Registered No. HSE/49 [Price : ₹. 0.30 Paise.

# తెలంగాణ రాజపత్రము

# THE TELANGANA GAZETTE

## PART IV-B EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

NO. 1] HYDERABAD, SATURDAY, AUGUST 16, 2014

## TELANGANA ACTS, ORDINANCES AND REGULATIONS Etc.

The following is the authoritative text in English Language of the Ordinance promulgated by the Governor on the 14th August, 2014 is being published under article 348 (3) of the Constitution of India for general information:-

### TELANGANA ORDINANCE No. 1 OF 2014.

Promulgated by the Governor in the Sixty-fifth Year of the Republic of India.

AN ORDINANCE TO AMEND THE TELANGANA (AGRICULTURAL PRODUCE AND LIVESTOCK) MARKETS ACT, 1966.

Whereas, consequent upon the adaptation of the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets Act, 1966 in the State of Telangana it has been

considered necessary to change the composition of the Market Committees and to constitute the said Market Committees afresh so as to suit to the requirements of the State;

And whereas, the Legislature of the State is not in session and the Governor of Telangana is satisfied that circumstances exist which render it necessary for him to take immediate action;

Now, therefore, in exercise of the powers conferred by clause (1) of article 213 of the Constitution of India, the Governor hereby promulgates the following Ordinance:-

**Short title and commencement.**

1. (1) This Ordinance may be called the Telangana (Agricultural Produce and Livestock) Markets (Amendment) Ordinance, 2014.

(2) It shall come into force at once.

**Amendment of section 5. (Act No. 16 of 1966).**

2. In the Telangana (Agricultural Produce and Livestock) Markets Act, 1966 (hereinafter referred to as the principal Act) in sections 5,

(1) in sub-section (1),-

(a) in the opening paragraph, for the words "eighteen members", the word "fourteen members" shall be subsituted;

(b) in clause (i),- for the words "eleven members", the words "eight members" shall be substituted;

(c) in the second proviso, for the words "five members", the words "three members" shall be substituted;

(d) in clause (ii) for the words "three members", the words "two members" shall be substituted;

(2) in sub-section (3) for the words "three years", the words "two years" shall be substituted.

**3. Existing Members, Vice-Chairman and Chairman of the Market Committee to cease hold Office:-** (1) Notwithstanding anything contained in the principal Act, all the members, Vice-Chairman and Chairman of every Market Committee holding office at the commencement of the Telangana (Agricultural Produce and Livestock) Markets (Amendment) Ordinance, 2014 shall cease to hold office as such and thereupon it shall be competent for the Government to appoint a person or persons to exercise the powers and perform the functions of the Market Committee until the Market Committee is re-constituted in accordance with the provisions of section 5 of the principal Act as amended by this Ordinance.

(2) The person or persons so appointed shall subject to the control of the Government and to such instructions and directions as may be issued, from time to time, exercise the powers, discharge the duties and perform the functions of the Market Committee and take all such actions as may be required in the interests of the Market Committee.

(3) The Government may fix the remuneration payable to the person or persons so appointed. The amount of such remuneration and other costs, if any, incurred in the management of the Committee shall be payable out of the Market Committee Fund".

**E.S.L. NARASIMHAN,**
Governor of Telangana.

**A. SANTOSH REDDY,**
Secretary to Government,
Legal Affairs, Legislative Affairs &
Justice, Law Department.

Registered No. HSE/49 [Price : ₹. 0.30 Paise.

# తెలంగాణ రాజపత్రము
# THE TELANGANA GAZETTE
## PART IV-B EXTRAORDINARY
## PUBLISHED BY AUTHORITY

NO. 1] HYDERABAD, SATURDAY, AUGUST 16, 2014

## TELANGANA ACTS, ORDINANCES AND REGULATIONS Etc.

## తెలంగాణా చట్టములు, అధ్యాదేశములు మరియు వినియమములు మొదలగునవి.

2014, ఆగస్టు 14వ తేదీన గవర్నరు జారీ చేసిన ఈ క్రింది అధ్యాదేశమును అందరి ఎరుక నిమిత్తము ఇందుమూలముగా ప్రచురించడమైనది.

## 2014 లోని 1వ అధ్యాదేశము

భారత ప్రజా రాజ్యపు అరవై ఐదవ సంవత్సరములో గవర్నరుచే జారీచేయబడినది.

**తెలంగాణా (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల చట్టము, 1966ను సవరించుటకైన అధ్యాదేశము.**

ఆంధ్రప్రదేశ్ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల చట్టము, 1966ను తెలంగాణా రాష్ట్రమునకు అనువర్తింపజేయవలసిన పర్యవసానంగా రాష్ట్రావసరాలకు సరిపోవునట్లు సరిక్రొత్తగా మార్కెట్ కమిటీలను ఏర్పాటు చేయుటకు మరియు సదరు మార్కెట్ కమిటీల కూర్పును మార్చవలసిన అవసరమున్నదని భావించినందుననూ;

రాష్ట్ర శాసనమండలి ఇప్పుడు అధివేశనములో లేనందుననూ, మరియు వెంటనే చర్య తీసుకొనవలసిన పరిస్థితులు ఏర్పడినవని తెలంగాణా రాష్ట్ర గవర్నరు అభిప్రాయపడినందుననూ;

భారత సంవిధానం యొక్క 213వ అనుచ్ఛేదపు ఖండము (1) ద్వారా ఒసగబడిన అధికారములను వినియోగిస్తూ, గవర్నరు ఇప్పుడు ఇందుమూలంగా ఈ క్రింది అధ్యాదేశమును జారీచేయుచున్నారు:-

సంగ్రహ నామమును మరియు ప్రారంభమును.

1. (1) ఈ అధ్యాదేశమును తెలంగాణా (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల (సవరణ) అధ్యాదేశము, 2014 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, వెంటనే అమలులోనికి వచ్చును.

5వ పరిచ్ఛేదమునకు సవరణ. 1966లోని 16వ చట్టము.

2. (ఇందు ఇటు పిమ్మట ప్రధాన చట్టమని పేర్కొన్నబడు) తెలంగాణా (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల చట్టము, 1966 యొక్క 5వ పరిచ్ఛేదములో,

(1) ఉప-పరిచ్ఛేదము (1)లో,-

(ఎ) ప్రారంభపు పేరాలోని, "పద్దెనిమిది మంది సభ్యులు" అను పదములకు బదులుగా "పద్నాలుగు మంది సభ్యులు" అను పదములను ఉంచవలెను;

(బి) ఖండము (i)లో,- "పదకొండు మంది సభ్యులు" అను పదములకు బదులుగా "ఎనిమిది మంది సభ్యులు" అను పదములను ఉంచవలెను;

(సి) రెండవ వినాయింపులో,- "ఐదుగురు సభ్యులు" అను పదములకు బదులుగా "ముగ్గురు సభ్యులు" అను పదములను ఉంచవలెను;

(డి) ఖండము (ii)లో,- "ముగ్గురు సభ్యులు" అను పదములకు బదులుగా " ఇద్దరు సభ్యులు" అను పదములను ఉంచవలెను;

(2) ఉప-పరిచ్ఛేదము (3)లో "మూడు సంవత్సరములు" అను పదములకు బదులుగా "రెండు సంవత్సరములు" అను పదములను ఉంచవలెను.

మార్కెటు కమిటీల ప్రస్తుత సభ్యులు, వైస్-చైర్మను మరియు చైర్మను పదవుల నుండి విరమించుట.

3. (1) ప్రధాన చట్టములో ఏమున్నప్పటికిని, తెలంగాణా (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల (సవరణ) అధ్యాదేశము, 2014 యొక్క ప్రారంభపు తేదీన ప్రతియొక మార్కెటు కమిటీనందు, పదవిని కలిగియున్న ఛైర్మన్, వైస్-ఛైర్మను మరియు సభ్యులందరూ పదవి నుండి విరమించవలెను. మరియు అటు పిమ్మట, ఈ అధ్యాదేశము ద్వారా సవరించబడినట్లుగా ప్రధాన చట్టము యొక్క 5వ పరిచ్ఛేదపు నిబంధనలననుసరించి, మార్కెటు కమిటీలు తిరిగి ఏర్పాటు చేయబడునంత వరకు, మార్కెటు కమిటీల అధికారములను వినియోగించుటకు మరియు కృత్యములను నిర్వర్తించుట కొరకు వ్యక్తి లేదా వ్యక్తులను నియమించుటకు ప్రభుత్వము అర్హత కలిగియుండును.

(2) అట్లు నియమించబడిన వ్యక్తి లేదా వ్యక్తులు ప్రభుత్వ నియంత్రణలో మరియు ఆయాసమయములందు జారీచేయబడునట్టి

సూచనలు మరియు ఆదేశములకు లోబడి, మార్కెటు కమిటీల అధికారములను వినియోగించవలెను , కర్తవ్యములను నిర్వహించవలెను మరియు కృత్యములను నిర్వర్తించవలెను మరియు మార్కెటు కమిటీల హితములకు అవసరమైనట్టి అన్ని చర్యలను తీసుకొనవలెను.

(3) ప్రభుత్వము, అట్లు నియమించిన వ్యక్తి లేదా వ్యక్తులకు చెల్లించ వలసిన పారితోషకమును నిర్ధారించవచ్చును. అట్టి పారితోషికము మరియు కమిటీ నిర్వహణలో ఖర్చు చేయడిన ఏవేని ఇతర మొత్తములు మార్కెటు కమిటీ నిధి నుండి చెల్లించవలెను.

**ఇ.ఎస్.ఎల్. నరసింహన్,**
తెలంగాణ గవర్నరు.

**ఏ. సంతోష్ రెడ్డి,**
ప్రభుత్వ కార్యదర్శి,
న్యాయవ్యవహారములు, శాసన వ్యవహారములు
మరియు
న్యాయపాలన, న్యాయశాఖ.

PRINTED AND PUBLISHED BY THE COMMISSIONER OF PRINTING
AT LEGISLATIVE ASSEMBLY PRESS, HYDERABAD.
2014